# గృహమే స్వర్గసీమ

ఎన్. రాజ్యలక్ష్మి

"మళ్లా ఎక్కడకు రాధా, బయలు దేరావ్?"

"బయటకు" ముక్తసరిగా అంది రాధ.

"బయటకు అన్న సంగతి నాకూ తెలుసు. ఆ 'బయట' అనే మాటకు ఏదో ఒక పేరుంటుందిగా. ఆ పేరేమిటనే నేను అడిగేది?"

"అసలు నీ ఉద్దేశ్యం ఏమిటి మాలతీ! నేను సరదాగా, సంతోషంగా ఉండటం నీకిష్టంలేదా చెప్పు? పోనీ షికార్లూ సినిమాలు మానేసి, నీలాగా ఓ భగవద్గీత పుచ్చుకొంటాను. అలాగయినా నీ మనస్సు సంతోషిస్తుందేమో," అంది రాధ తీక్షణంగా.

"భగవద్గీతగురించి పూర్తిగా తెలిసిన దానవయితే అట్లా మాట్లాడవ్ రాధా! ఏ గ్రంధాన్నయితే అజ్ఞానంతో ఇప్పుడు వెక్కిరిస్తున్నావో అదే ఒకనాడు నీ జీవిత గమనాన్నే మార్చి, దానికి విలువంటూ ఒకటి ప్రసాదిస్తుంది," అంది మాలతి.

"ఇప్పుడు నువ్వు ఆ పవిత్ర గ్రంధాన్ని గురించి చెప్పి, నన్ను ఆ సత్పథానికి మళ్ళించాల్సినంత అవసరం లేదు. ఆ విజ్ఞానమూ, ముక్తీ ఏమిటో నువ్వే సంపాదించు. నాకు నీలాంటి ముసలమ్మలంటె తగని అసహ్యం. ఇలాంటి వాళ్లు ఇంకా కొంతమంది ఉండబట్టే స్త్రీలంతా వంటింటి కుందేళ్ల లాగ గడుపుతున్నారు. వాళ్లు అలా బానిసల లాగ జీవించడానికి కారణం ముఖ్యంగా స్త్రీలే! సరే!... నేను వెడుతున్నా" రాధ స్లిప్పర్సు వేసుకొని చక-చకా వెళ్ళిపోయింది. వెడుతున్న రాధని చూసి మాలతి ఒక్కసారి నిట్టూర్చింది.

మాలతి, రాధ అక్కచెల్లెళ్ళు. తండ్రి పోయిన తరవాత తల్లి అంతపెద్ద ఆస్తిని జాగ్రత్తచేసి, పిల్లల చదువుకోసం మద్రాసు చేరింది. మాలతి అదోక తరహా మనిషి. బి. ఏ. ఫస్టియర్ వరకు చదివి 'ఆడపిల్లలకు చదువెందుకులే! ఇంటిని చక్కబెట్టుకోడానికి ఈ చదువు చాలు' -అని కాలేజీ జీవితానికి స్వస్తి చెప్పింది. ఇంటిపనులలో తల్లికి సహాయంచేస్తూ తీరిక వేళల్లో భగవద్గీత, రామాయణం లాటి గ్రంధాలు చదువుతూ ప్రొద్దుపుచ్చుతోంది. ఇంటిముందు చక్కగా చిన్నతోట వేసింది. స్వయంగా వాటికి గొప్పులు తవ్వుతూ నీళ్లుపోస్తూ వాకిలిఅంతా పూలమొక్కలతో కలకల లాడేటు చేసింది. ఇంటికి వచ్చే అతిథులను బంతి, చేమంతి, కాశ్మీర్, గులాబీలు తలలు ఊపుతూ సాదరంగా లోనికి రమ్మని ఆహ్వానిస్తాయి. "స్వయంగా వేసిన తోటలో కూర్చుని మెల్లిగా పాటపాడుకొంటే మనసు ఎంత



# ★ గృహమే స్వర్గసీమ ★

సంతోషంగా ఉంటుంది!" అంటుంది మాలతి.

మాలతి చాలా సాదాగా ఉంటుంది. తెలచీర, పెద్ద కుంకుమబొట్టు, చేతులనిండా గాజులతో ఉన్న మాలతిని చూస్తే, ఏ వ్యక్తి ఆమె చదువుకున్నది అని అనుకోరు. రాధ మాలతికి పూర్తిగా వ్యతిరేకం. వేషంలో, మాటల్లో ఎంతో తేడా ఉంది. పెదవులకు లిప్‌స్టిక్, హై హీల్సు, హ్యాండ్ బ్యాగ్ వస్త్రాలతో రాధ సినితారలా వెలిగిపోతుంది. ఆమె ప్రక్క ఏ ఆడంబరమూ లేకుండా నిర్లిప్తంగా ప్రకాశిస్తుంది మాలతి.

రాధ కళ్ళల్లో ఏదో ఆకర్షణ!

మాలతి కనులలో అందని అగాధాలు!

రాధ తేల హృదయ!...

మాలతి నిండుకుండ...

రాధ స్త్రీ స్వాతంత్ర్యాభిలాషి!...

మాలతి భర్త అడుగుల్లో నడవాలనుకొనే వనిత!...

రాధ కష్టాలు సహించలేదు...

మాలతి అతీతురాలు!

వాళ్ళిద్దరికీ ఒక్క గుణం కలవదు. వాళ్ళ ఆశయాలు కూడా ఒకటి గాదు.

"ఆడదానికి గృహమే స్వర్గసీమ!" అంటుంది మాలతి.

"బయట మాటకు స్త్రీకి ఎందుకు స్థానం లేదు?" అని వాదనకు దిగుతుంది రాధ. మాలతి కూడా ఊరుకోదు.

"ఎంత చదువుకున్నా ఇంట్లో ఉండి గృహబాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తేనే గౌరవం. ఏదో ప్రపంచాన్ని ఉద్ధరించాలి అనే కాంక్షతో బయటకు ఎప్పుడయితే అడుగు పెట్టిందో, అప్పుడే 'గౌరవం' అనే పదానికి అర్థం లేకుండా పోతుంది" అంటుంది.

"అయితే బి. ఎ. లు ఎమ్. ఎ. లు చదవడం ఎందుకనో అదికూడా కొంచెం చెప్పు విందాం!"


"కేవలం స్త్రీలు చదవడం ఉద్యోగం కోసమే అని గనక అనుకుంటే అది పొరపాటే అవుతుంది రాధా! అది విజ్ఞానార్జనకోసమే అని అనుకున్నట్టయితే ఆమె ఎమ్. ఎ. చదివినా తన బాధ్యత సక్రమంగా నిర్వహించ గలుగుతుంది!" అంది శాంతంగా మాలతి.

"అయితే అసలు ఆడవాళ్ళకు చదువు ఎందుకని నీ ఉద్దేశ్యం! నీ అభిప్రాయ మేమిటో సూటిగా చెప్పు?"

"నేను చదువు వద్దనడం లేదమ్మా. చదువుకో వచ్చు. ఎంతవరకు ఆసక్తి ఉంటే అంతవరకు చదువుకోవచ్చు. ఉద్యోగాలకు ఆశపడి బయటకు అడుగుపెడితే ఆమెకు మర్యాద ఉండదని అంటున్నాను."

"అయితే ఆడది ఉద్యోగం చేసినందువల్ల వచ్చే నష్టాలు ఏమిటో కూడా కొంచెం చెప్పు? విని ఆనందిస్తా!" రాధ మాటల్లో వ్యంగ్యం ధ్వనించింది.

"అసలు చదువుకున్న స్త్రీ భర్తకు ఆర్థికంగా సహాయపడాలని గాని, మొగవాళ్ళతో సమానంగా మెలగాలని గాని, చదివిన చదువును వినియోగించుకోవాలని గాని ఉద్యోగాన్వేషణకు బయలు దేరుతుంది. మొగవాళ్ళకన్నా ఇప్పుడు ఆడవాళ్ళకు త్వరగా లభిస్తున్నాయ్. జాయిన్ అయిన దగ్గరనుంచి ఆమెకు అనేక బాధలు. ఆఫీసరు మంచివాడు కావచ్చు. కాకపోవచ్చు. అసలు మొగవాళ్ళు ఆడవాళ్ళు ఎక్కడ ఉన్నా కనబడితే ఎక్కడి వక్కడ వదిలేసి ఆమెకేసి



చిత్రం: ఆర్. వి. ఆనందరావు, మద్రాసు.

కళ్ళప్పగించి చూస్తారు. ఆమె అందమైనది అయినా కాకపోయినా ఆమె యౌవనవతి అయితే చాలు. అటువంటి పరిస్థితులలో పక్కన ఒక అందమైన అమ్మాయి పనిచేస్తుందంటే వాళ్ళ పరిస్థితి ఎట్లా ఉంటుంది? వాళ్ళ సంగతి ఎల్లా ఉన్నా ఆ అమ్మాయి కెంత బాధగా ఉంటుంది. ఒకొక్కసారి ఆమె చలించి శీలాన్ని కాపాడుకోలేక పోవచ్చు. అసలు మన స్త్రీలంతా అబలలు రాధా! ఎంత చదువుకున్నా, ఎంత పెద్ద ఉద్యోగంచేసినా మగవాళ్ళను ఎదిరించలేము. స్త్రీకి మగవాడి సహాయం ఎంతైనా అవసరం. అతని సహాయం లేనిదే ఆమె ఒక్క అడుగైనా ముందుకు వెయ్యలేదు."

"ఎందుకు వెయ్యలేదో నేను చూస్తా! ఊరుకున్నంత సేపే గాని ఆడది కార్యరంగంలోకిదూకిందంటే కాళిలాగర్జిస్తుంది. ఆమెకు అడ్డంటూ ఉండదు. చేయలేనిదంటూ లేదు, అదే నేను నిరూపిస్తా! ఆడది అబల కాదు! అని తెలియజెబుతాను" అంది రాధ ఆవేశంగా.

"ఎట్లానిరూపించగలవ్?" అంది నవ్వుతూ మాలతి.

"నేను వివాహం చేసుకోను. పైచదువులు చదివి మంచి ఉద్యోగంచేస్తా! ఈ మొగాళ్ళందరినీ నాచుట్టు కుక్కలలాగ తిప్పుతాను. మంచిపేరు ప్రఖ్యాతులు గడిస్తా!

"పేరు! ప్రఖ్యాతి... అసలు వాటికి సరిపడ మాట ఇంకొక్కటి చెప్పు రాధా! పెళ్ళి అనేది లేకుండా నువ్వు నీజీవితాన్ని గడపగలనని అనుకుంటున్నావా? పెళ్ళి లేకుండా కేవలం ఉద్యోగం చెయ్యగానే స్త్రీ జన్మ సార్థకంగాదు. ఆశలతని చూడు! బి. ఎ. ప్యాసయింది. మంచి ఉద్యోగమే చేస్తుంది. అయినా ఆమెకు ఎలాంటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో చూడరాదూ! వాటినే నా నువ్వు గడిస్తానన్నది?" అన్నది మాలతి హేళనగా.

"ఎవరికో ఏదో చెడ్డపేరు ఉన్నదని ఉద్యోగం చేసినంత మాత్రాన అందరూ చెడిపోతారని నేను అధైర్యపడను." అంది రాధ.

"లేదు...లేదు అలా అనకు వివాహం అన్నది చేసుకున్నాక ఆ స్వేచ్ఛా ఆ స్వాతంత్ర్యము నశిస్తాయి. అతని అధికారంలో గడిపేటప్పుడు ఆమె విచ్చలవిడిగా తిరగడానికి అవకాశం లేదు. గృహ నిర్వహణలో మునిగితేలుతుంది. లోగడ ఏమున్నా ఆమె హృదయంలో అపవిత్రబీజాలు ఉన్నా, అవి మొలకలెత్తి పెరగకుండానే ఆ ప్రవాహంలో పడికొట్టుకుపోతాయి. భర్తని

(53-వ పేజీ చూడండి)

# ★ గృహమే స్వర్గసీమ ★

(8-వ పేజీ తరువాయి)

పిల్లలను చక్కదిద్దుకోవడంలో ఆమె జన్మ సార్థకం అవుతుంది."

"అయితే భర్తకాళ్లు పట్టడం, పిల్లలను కనటం తప్పితే మరోమార్గం లేదా?"

"కాళ్లుపట్టడం అనేదాన్ని అంత తేలిగ్గా తీసిపారెయ్యకు. కాగా ముక్తి నిచ్చేది తరింపచేసేది అదే!"

"ఒహోహో! ఏమిధోరణండీ! ఎంతబాగుందీ ఈ వాదన! అలాగయితే రేపు మీ ఆయన కాళ్ళు నువ్వుగూడా పడతావా?"

"ఏ పనైనా నేను అగౌరవం అని తలచను"

"ఓసి ముసలమ్మా!" తరతరాలు ఆడవాళ్ళంతా సిగ్గుతో కుమిలిపోయే మాటన్నావుగదే! నువ్వు నిజంగా నే ఏ పురాణయుగం నాటిదానవో. నీకంటే ఏమి ఎక్కువని కాళ్లుపట్టి దండం పెడతావ్? మొగుడంటే ఏమనుకున్నావ్ దేముడనుకున్నావా? నీకు నిజంగా లజ్జకలగడంలా మాలతీ? అంత నిస్సంకోచంగా చెప్పావ్?" పెళ్ళిచేసుకోడం చాలా తప్పయినట్లు భర్త కాళ్లుపట్టడం అంతకన్నా పాపమైనట్లు లబలబలాడింది రాధ.

శ్రుతిమించి రాగానపడుతోందని మాలతి గ్రహించి, మాట్లాడకుండా ఉత్తరాలు వ్రాసుకోవాలని లోనికి వెళ్లింది. తన జీవితమార్గాన్ని ఏవిధంగా మలచాలా అని ఆలోచిస్తూ కుర్చీ వెనక్కు వాలింది రాధ.

* * *

ఆనాటి ఆ వాదన తలచుకొని చిన్నగా బాధగా నవ్వుకుంది రాధ. ఒళ్ళో నిద్రపోతున్న బాబిగాడిని తీసి ఉయ్యాల్లో పడుకోబెట్టి కుర్చీలో వాలింది. అయ్యక్కతో పోట్లాట, తనలో సంఘర్షణ, తన పెళ్లి అన్నీ ఒక్కసారిగా గుర్తుకొచ్చాయి.

నిజంగా మాలతి పెళ్లి అయిన దగ్గరనుంచి తనలో మార్పువచ్చింది. అంతదాకా ఏ ముఖమయినా చూడని వ్యక్తిమీద ఆ మూడుముళ్ళూ వేసేసరికి ఎందుకో అంత మమత! మాలతికికూడా బావ అంటే అంతులేని ప్రేమ. పండక్కి బావ రావడం, అక్కయ్య ముఖం కలువపువ్వుగావడం, ఇద్దరూ నవ్వుతూ పేలుతూ కబుర్లు చెప్పుకోవడం తనకి వింతగా, బాధగా ఉండేది. ప్రొద్దుగూకులూ ఇద్దరూ గుసగుసలాడేవారు. అన్ని కబుర్లు ఏముంటాయో అనుకునేది తను. బావ వస్తే మాలతి తనతో మాట్లాడేదే గాదు. బావ ఉన్నన్నాళ్లు తనేదో ఒంటరి అయినట్లనుకునేది. వాళ్ళ సంతోషం చూస్తుంటే తను దానికి చాలా దూరమయ్యానేమో అనిపించేది. అప్పుడప్పుడు బావ తనని పేకాటకి పిలిచేవాడు. తను రావడానికిష్టపడినా మాలతి వెంటనే దానికి "మొగాళ్లంటే గిట్టదులెండి. అది పురుషద్వేషిణి. మీతో ఆడదు" అని చెప్పేసేది. అది నిజమే అయినా తనకేమిటో ఆ మాటలు ములుకుల్లాగ గ్రుచ్చుకునేవి. అక్కయ్య మాటల్లో వ్యంగ్యమో లేక, ఆ మాటలే నిజమవుతాయో మరి ఏమిటో ఆ బాధ అర్థమయ్యేది గాదు. రోడ్డుమీద జంటలు జంటలుగా వెడుతూ, నవ్వుతూ బుజాలు రాసుకుంటూ తిరిగే భార్యాభర్తలను చూసే తన చేతులారా సుఖాన్ని కాలదన్నానా? అనిపించి తన అంతరాత్మని ప్రశ్నించుకొనేది. అదిమటుకు ఆ బింకం సడలకుండా 'అది నిజంగాదు. అలా ఎన్నటికీ జరగదు' అని సమాధాన మిచ్చేది. కాని మనసులో ఏదో వ్యథ తనను వేధిస్తూ వుండేది. ఆ సమయంలో రామకృష్ణతో పరిచయం అయింది. కొట్టుకుపోతున్న ప్రాణికి పట్టుకొమ్మ చిక్కినట్టయింది. అశాంతిలో కుమిలిపోతున్న తనకు, కొత్త అతని స్నేహం వల్ల శాంతి లభించినట్లు అనిపించేది. అతనితో మాట్లాడుతున్నంతసేపూ ఏదో హాయిగా మత్తుగా ఉండేది. అతని మాటలకు కరిగిపోయేది. మళ్ళీ అంతలోనే కొరడాదెబ్బ తిన్నట్లు ఉలిక్కిపడి గబగబా వెళ్లిపోయేది. తన ప్రవర్తనకు రామకృష్ణ చాలా బాధపడేవాడు. అయినా అతని స్నేహం మానలేకపోయింది. చివరకు అతన్ని చూడకుండా ఒక్కరోజు గూడా గడపలేనేమో అనిపించింది. తనకు తెలియకుండా తన మనస్సు అటు లాగుతోంది. ఏం చెయ్యడం? కర్తవ్యం ఏమిటి? తన ప్రతిజ్ఞ వమ్ముచేయడమా? అతన్ని వదులుకోవడమా? తను వివాహం చేసుకోనని ఎంత దృఢంగా మాలతితో చెప్పింది! ఆనాడయితే అంత తేలిగ్గా చెప్పగలిగింది? అమ్మో! జీవితాంతం ఒంటరిగా? అలా బ్రతకగలనా? అని ఆలోచిస్తే ఏమిటో గుబులుగా ఉండేది. తనతో తిరిగే రామకృష్ణని చూసి అమ్మ అంది 'ఆ అబ్బాయి నచ్చితే అతన్నే చేసుకోవమ్మా!' అని. అమ్మ ఎంత మంచిది. తను మాలతికేసి చూసింది, ఏమంటుందోనని. మాలతి మటుకు తనకేమీ అందులో సంబంధంలేనట్టు తలొంచుకొని కూరలోకి ఉల్లిపాయలు తరుగుతోంది. అప్పటికేమీ సమాధానం చెప్పలేదు. అదే ప్రశ్న రామకృష్ణ నిగ్గదీసి అడిగేసరికి ఖంగారుపడింది. ఏం చెప్పాలి? తనమౌనం చూసి రామకృష్ణ బాధపడ్డాడు. "నేను నీకు తగనా రాధా! ఆలోచిస్తున్నావు. నేను మటుకు నిన్ను మనస్ఫూర్తిగా కోరుతున్నాను. అందుకు అనర్హుణ్నేమో. ఏం చెయ్యను? నా మనస్సు నీవేపు లాగుతోంది. నీలో ఏదో ఆకర్షణ. అదే నన్ను పట్టి నీవేపు లాక్కుంటోంది. చెప్పు రాధా! నీకు నన్ను వివాహం చేసుకోవడం యిష్టంలేదా? అది అసంభవమా? ఒక్కముక్క చెప్పెయ్యి!" అని అతను అడుగుతూంటే తనకు ఏం చెప్పాలో అర్థంకాలా.

ఆ రాత్రి అంతా నిద్రలేదు. పెళ్ళి చేసుకోకపోతే తను బ్రతకలేదా? తను ఉద్యోగం చేసి ఎవర్ని సంతోషపెట్టాలి? దానివల్ల సుఖపడేది ఎవరు? మాలతి వాదనలో అర్థం లేకపోలేదు. అవును ఆడదానికి బయట గౌరవంలేదు. వద్దన్నకొద్దీ తనొక్కతే మహాబలిపురం వెళ్ళినప్పుడు ఏమయింది. అల్లరి వెధవలంతా చుట్టూచేరి గొడవచేస్తుంటే తను తెల్లబోయింది. అసలు నోటివెంట మాటే రాలేదు. ఆ పెద్దమనిషి గనక రాకపోతే తన పరువు నట్టేట గలిసేది! బ్రతుకు జీవుడా, అని యింటికొచ్చింది. అవును మాలతి అన్నది నిజం! ఆడది అబల! మాలతి అన్నదంతా నూటికి నూరుపాళ్ళు నిజం. రామకృష్ణంత అందగాడు తనకు భర్తగా లభిస్తే అంతకంటే అదృష్టం ఏముంది? అతనికి వంక అన్నది లేదు. ఇప్పుడు కర్తవ్యం ఏమిటి? ఏం చెయ్యాలి?

ఆ రాత్రల్లా బుర్ర బద్దలు కొట్టుకొనేటట్టు ఆలోచించింది. మెరుపులా ఆలోచన వచ్చింది. అంతే! మర్నాడు రామకృష్ణతో వచ్చేసి రిజిష్టరు మ్యారేజి చేసుకొంది. రామకృష్ణ మొదట అలా ఒప్పుకోకపోయినా తన బలవంతం మీద ఒప్పుకొన్నాడు. ఎంత


## తెల్ల వెంట్రుకలుండవు

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసన "విశ్వకళ్యాణ్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది. 50 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చల్లదనమునిచ్చును ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5; 3 సీసాలు రు. 12. సగము నెరసివుంటే ఒకసీసా రు. 6; 3 సీసాలు రు. 15. పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7-లు 3 సీసాలు రు. 18-లు పనిచేయలేదని ఋజావుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి పూచీ

INDRA AYURVED BHAVAN,
(A. P.) P.O. Rajdhanwar (H. Bagh)

# గృహమే స్వర్గసీమ

విచిత్రం! తను ఓడిపోయింది. తర్వాత తను ఎన్ని సార్లు భర్త పాదాలు ఒత్తలేదు!

తర్వాత తను మాలతికి వ్రాసింది.

"అక్కా! మాలతీ!

నేను చేసిన తప్పుని అమ్మా, నువ్వూ క్షమించండి. మీ ఎదుట చెప్పలేక యిలా సాహసించాను. నిజంగా ఆడదానికి భర్తే దైవం. అది ఈనాడు తెలుసుకొన్నా. అజ్ఞానంతో ఏమేమో వాదించా. పురుషుడి సహాయం లేనిదే స్త్రీ ఏమీ చెయ్యలేదన్నది ఋజువయింది. నిజంగా నేను చాలా బలహీనురాలను అక్కా! చిన్న గాలి విసురులకు గూడా తట్టుకోలేను. ప్రేమంటే ఎవిటో అనుకునేదానిని. రామకృష్ణని చూడకుండా ఉండలేక పోయేదానిని. బహుశా అదే ప్రేమేమో. మీతో ఆ సంగతి చెప్పడానికి ముఖం చెల్లక ఈ పని చేశాను. మీరిద్దరూ క్షమించండి. నేను పూర్తిగా పరాజితురాల నయ్యా మాలతీ! బావ సెలవులకు వచ్చాడా? వస్తే అడిగానని చెప్పు. నా ఈ ఉత్తరం చూసి నువ్వు చిన్నగా నవ్వుతుంటే, బావ ఏమిటని అడుగుతాడు. నువ్వు తలపంకిస్తూ, 'ఏమీ లేదు రాధమ్మ ఓడిపోయింది!' అని అంటావు గదూ! సరే! ఇంకేమీ లేవు. ఇక్కడ వసతి బాగానే ఉంది. వెంటనే ఉత్తరం వ్రాయి. అమ్మ ఆశీర్వచనం అందుకోవాలని ఆతురతగా ఉంది. త్వరలో వస్తాము.

రాధ."

.....................

అన్నీ గుర్తుకొచ్చి బాధగా నవ్వుకుంది రాధ. ఉయ్యాలలో బాబిగాడు కొంప అంటుకున్నట్టు 'కెవ్వు' మన్నాడు. వాడిని సముదాయించడం చేతకాలేదు.

నిజం!

రాధమ్మ ఓడిపోయింది! ★

# కథక్ నాట్యం

(19-వ పేజీ తరువాయి)

భావప్రదర్శనకు అవకాశం తక్కువగా ఉంటుంది. దీనివల్ల నాట్యంలో హాయి, అందమూ ఒకవిధంగా తక్కువనిపిస్తాయి. 'లక్నోయీ' రీతి అంటే లక్నోలో వర్ధిల్లిన పద్ధతి. ఇందులో ముఖకవళికల ద్వారా కూడా భావప్రదర్శనకు అనేక అవకాశాలున్నాయి. మాటలతో చూపుతో హావభావాలు విపులంగా ప్రదర్శించవచ్చు. ఈ నాట్యంలో సౌందర్యమూ, స్వాగుత్వమూ ఎంతైనా ఉన్నాయి.

కథక్ నాట్యరీతికి నిండుతనమూ పారమ్యమూ తీసుకువచ్చిన కీర్తి శ్రీ కల్కాప్రసాద్, బృందాదీన్ మహరాజ్‌లకు దక్కుతుంది. వీరు అన్నదమ్ములు ఇద్దరూ రాధాకృష్ణులుగా నాట్యాభినయం చేసి భావప్రదర్శనకు కథక్ నాట్యంలో స్థానం కల్పించారు. తరువాతతరంలో కల్కాప్రసాద్ కుమారులు ముగ్గురూ ఈ నాట్యకళను సుప్రసిద్ధం చేశారు. ఈనాటికీ ఆకీర్తి వారిదే. శంభూ మహరాజ్ అచ్చన్ మహరాజ్, లచ్చూ మహరాజ్ అమ్ముగ్గురి పేర్లును.

ఈ రీతులు కాక మధురా (మథురా) నగరంలో మరొకరకమైన రీతి వర్ధిల్లింది. కథక్ నాట్యాల్లో ప్రసిద్ధమైన 'రాసలీల' అక్కడిదే. ఇక్కడ శ్రీకృష్ణుని పవిత్రస్మృతిచిహ్నంగా చేసే ఉత్సవాలలో ఈ నాట్యం ప్రదర్శిస్తారు. బాలకృష్ణ గోపికలతో ఆడడాలు, యమునాతీర వందనాల్లో ఒంటరి పడుచులవద్ద తుంటరితనాలు 'కదంబ' వృక్షచ్ఛాయల్లో రాధతో ఏకాంతం వెన్నెలరాత్రుల కేళీవిలాసాలు మొదలైన కృష్ణలీలలు 'రాసలీల'లో ప్రధానాంగాలు.

ఇది దైవప్రీతికి యాత్రీకులకోసం వీరు ఏర్పాటుచేస్తారు.

కథక్ నాట్యాన్ని మొగల్ చక్రవర్తులు పోషకులుగా ఉండి అభివృద్ధి చేశారు. వారి పాలనలో కథక్ నర్తకులు గురువులు గొప్ప సన్మానాలు పదవులు పొందారు. ★

# పుట్టింటి...

(51-వ పేజీ తరువాయి)

కొందరు పుట్టినింట ఎక్కువ కాలం ఎందుకుంటారో అర్థంకాదు. భర్త హోటలులో తింటున్నా, చేయి కాల్చుకుంటున్నా పట్టించుకోరు. హోటలు భోజనం మగవారికి సరిపడుతుందా? లేదా? అన్న ప్రశ్న వారికి తట్టదు. మగవారు వంట చేసికొని తినటంలోని కష్టాన్ని గమనించరు. భర్తను చేయికాల్చుకోమని లేదా హోటలు వారికి అప్పగించి పుట్టినింట హాయిగా విందులు ఆరగించడానికి మనసెలా ఒప్పుతుందో తోచదు. పండుగలకు వంటరిగా వెళ్ళవలసిన ఖర్మమేం. మగవారికి ఆఫీసులో సెలవు దొరకనప్పుడు లేక యితర పనుల వత్తిడి కలిగినప్పుడు పుట్టినింటి ప్రయాణం మానుకోనవచ్చు. తనయింట్లో లేదా పండుగ? పోనీ వెళ్ళినవారు పండుగ వెళ్ళినవెంటనే తిరిగిరారు. ఇతరపనులు చూచుకుంటూ మగవారు వంటసాగించడం యెంతకష్టమో ఆలోచించరు. అటువంటివారిమీద మగవారికి విసుగుపుడుతుందంటే పుట్టదూమరి. పండుగలకు పుట్టినిండ్లకు వెళ్ళకూడదని కాదు. వెళ్ళవలసిందే. మగవారికికూడా వీలుకుదిరినప్పుడు చిలకా, గోరువంకలవలె యిద్దరూ వెళ్ళి తిరిగి యిద్దరూ రావచ్చునుగా. అలా చేసే ఎంత ముచ్చటగా ఉంటుంది. అవాంతర పరిస్థితులు యేర్పడినప్పుడు, తప్పనిసరిగా ఉండవలసి వచ్చినప్పుడు ఉండవలసిందే. కాని మామూలు పరిస్థితులలో — పుట్టినిల్లని — పెనిమిటి యిబ్బందులు పడుతున్నా ఉండడం భావ్యం కాదు.

వీరేకాక యింకా అనేకరకాలుగా పుట్టినింటిమీద అభిమానాన్ని చూపించేవారున్నారు. ఎలాగా చెప్పవచ్చేదేమిటంటే స్త్రీకి పుట్టినింటిమీద అభిమానం ఉండవలసిందే. ఉండకతప్పదు. కాని ఆ అభిమానం మంచి, చెడులను గమనించేదిగా ఉండాలి; భర్తను కాని. అత్తమామలను కాని బాధపెట్టేదిగా ఉండకూడదు. నిండుగా ఉన్న పాలకుండను కలుషితం చెయ్యడానికి ఒక విషబిందువు చాలు. సవ్యంగా సాగుతున్న సంసారాన్ని పెడదారి పట్టించడానికి యేదో చిన్న కలతయొక్క ప్రభావమైనా పనిచేస్తుంది. కాబట్టి సోదరీమణులు సవ్యాపసవ్యాలు గమనించని పుట్టినింటి దురభి




# పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్శనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.